
# జీవన సుడిగుండం (1)

**- భోశ్రీ**




"ఏయ్‌యేయ్ తలుపుతియ్. ఏం జేస్తున్నావే లోపలా? ఎవడితో కులుకుతున్నావే? నీ గుట్టు రట్టవుతుంది. తలుపేసుకొని పడుకున్నావా? తీయవే..."

బయటినుంచి వీధి తలుపులు దడదడ లాడి పోతున్నాయి. కొంగుతో కళ్ళని తుడ్చుకుంటూ అడుగులో అడుగు వేసుకుంటూ వచ్చి చేత్తో తలుపు తీసింది లచ్చి.

ఎదురుగా ఏనుగంత మొగుడు చెట్టులా నిల్చున్నాడు. ఇవాళేం కొత్తా? రోజూ ఇదే తతంగమామె! అనుకుంది లోలోపల లచ్చి. విసవిసా లోనికి నడిచాడు వీరడు.

అన్నం గిన్నె కంచం ముందు పెడుతూ "మళ్ళీ మందు కొట్టొచ్చావా మావా?" అంటూ అడిగింది లచ్చి. నోట్లో ముద్ద కుక్కుకుంటూ బదులు చెప్పలేకపోయాడు మొగుడు. పులుసుని కొంచెం వంచింది. పచ్చడిని నంజుకొని తింటున్నాడు లోలోపల మురిసిపోతూ.

అన్నం తినడం ముగిస్తూ "నేన్ జెప్పిన పనేం జేశావ్?" సూటిగా అడిగాడు లచ్చి కళ్ళలోకి చూస్తూ.

ఏర్పాటుచేసే ఉంచా అన్నట్లు తలూపింది. పెద్దేలున నవ్వాడు వీరడు. లచ్చి భుజం మీద చెయ్యేస్తూ "నా ఇష్టసతివనిపించుకున్నావ్ గదే" పొగడినట్లుగా పొడిపొడిగా అన్నాడు వీరడు.

"దాని పేరేందే ఏ ఊరదది?" అడిగాడు మెల్లగా. "దాన్నే అడుగు. మధ్య నేనెందుకు, టైముకే వస్తానన్నది" అసహనంగా చెప్పింది లచ్చి.

"మావా నేను ఎనక గుడిసెలో పడుకుంటాను... నేనొక్కదాన్నేలే! నీపాటి ధైర్యం నాకుండద్దా? ఏ యెదవనీ రప్పించుకోనులే నా బ్రతుకింతే అనుకుంటాను. నీ పని నువ్వు సేసుకో.. నేబోతున్నా" అంటూ చెబుతూ ఇంటెనకెళ్ళింది లచ్చి.

"పాపం! పిచ్చిముండ నేనే అనవసరంగా పాప్పపార్థం వేసుకొన్నా! అసలు దానికంత ఆడతనముంటే గందా? ఆ... నాతో మాటిచ్చాక కూడా అది తప్పు సేసుద్దంటే నే నమ్ముతానా? దానిపై ఆ పాటి విశ్వాసం ఉంచకపోతే ఎట్లా?"

తాగిన మైకంలో కూడా మత్తుగా అతని బుర్ర ఏదో ఆలోచిస్తోంది. అంతలోనే ఆలోచన కట్టు! ఆనందం మెట్టు ఎదురొత్తోంది. రేత్రి కావస్తోంది.

సుట్ట కాల్చుకుంటూ నడుచుకుంటూ వెళ్ళి బయటి తలుపుల్ని బార్లా తెరిచి ఉంచాడు. కింద సాప పరిచాడు. ఆపైన దుప్పటి, ఆపైన మరోటి, ఇంకోటి... ఓ మోస్తరు పరుపులా తయారు చేశాడు. మెత్తలు అవసరం లేదులే అనుకున్నాడు. ఒక్కసారి పడుకొని ఇటూ అటూ దొర్లి చూశాడు.

కాసేపు తలుపువైపు కూడా చూశాడు. ఆ మసక చీకట్లో, ఆ మంచుపొరల్లో ఏదో ఆకారం కదిలొస్తోంది.

వెంటనే ఎగిరి కూర్చున్నాడు వీరడు. నాలుక తడి పెరిగిపోతోంది. ఎదలో దాహం, ఒంటిలో తాపం పెరగసాగింది. బుర్ర పన్జేయడం మానేసింది. కాలి గజ్జెల చప్పుడు అతన్ని ఈ లోకంలో లేకుండా చేసింది.

"రా" అన్నాడు కవ్వింపుగా చేతుల్ని చాచుతూ.

"సీత" చెప్పింది తనపేరు. తృప్తిగా ఆ పేరుని మనసులో మూడుసార్లు అనుకున్నాడు వీరడు. "ఏ ఊరు?" అని అడగకముందే "ఈ ఊరే" అని చెప్పింది సీత.

అడక్కుండానే ఆ పిల్ల అన్నీ చెప్పేస్తుంటే మరింత ముద్దుగా తోచింది. తమకం పెరిగింది. ఆమె గుండె వేగం అతని గుండె వేగాన్ని అందుకుంది.

ఇద్దరి శరీరాలు వేడితో సెగలు కక్కసాగాయి. ఒకరిపై ఒకరు... ఒకరి ప్రక్కగా ఒకరు... ఒకరి కాలు ఒకరిపై, ఒకరి చేయి మరొకరిపై... ఆ ఇద్దరి ముద్దులాటలని పక్క గుడిసెలోంచి పొంచి చూస్తున్న లచ్చి మనసు సెగలు కమ్ముకుపోయింది. కళ్ళలోంచి నీరు బొటబొటా నేల రాలాయి. తనువు మరిగే నూనెలో వేసిన అప్పడంలా తల్లడిల్లిపోతుంది.

కళ్ళ నీటిని తుడుచుకుంటూ వెళ్ళి మూలనున్న కుర్చీని దగ్గరకు లాక్కుంది. మెల్లగా కుర్చీనెక్కి పైన తాడుబిగించి మెళ్ళో వేసుకుంది. కాలి విసురుకు కుర్చీ పక్కకు తప్పుకుంది.

చెమటతో తడిసిన అందాలని తనివితీరా అద్దుకుంటున్నాడు ముద్దులతో వీరడు. కోటి పుష్పాల సుగంధం అతని ముక్కుపుటాలని అదరగొడుతుందా అన్నట్లుగా ఆనంద పారవశ్యంలో ఊగిపోతున్నాడు. మెల్లగా రెండు తనువులూ ఇరు పక్కలకూ ఒరిగిపోయాయి. లేచి వెళ్ళి దీపం వెలిగించాడు వీరడు. సీత ఇంకా వస్త్రధారి కాలేదు. విసురుగా వెళ్ళి దీపం ఊదేసింది. బట్టలు వేసుకొని తనే

మరలా దీపం వెలిగించింది. దీపాన్ని చేత్తో పట్టుకొని మరోచేత్తో గాలికి అడ్డం పెడుతూ వెనక గుడిసెలోకి నడిచింది.

అప్పుడు ఏ గాలీ వేగంగా వీచలేదు. ఏ పిడుగూ పడలేదు. అమాంతం సీత చేతి లోంచి దీపం జారి నేలను తడిపింది.

"అక్కా అక్కా...." అంటూ ఘోరున విలపించసాగింది సీత. వీరడు పరుగెత్తుకుంటూ వచ్చి ఆ చీకట్లో అటూ ఇటూ చూసి మరో దీపాన్ని వెలిగించి చూశాడు. తన భార్య లచ్చి ఉరేసుకుంది... ఈ నిజాన్ని భరించడం కష్టంగా ఉంది అతడికి.

కుప్పలా నేలపై కూలబడ్డాడు— ఏడుపు ఆగలేదతనికి. ఎంత పని చేశావ్ లచ్చీ.. నీలో ఆడతనం లేదని నేను నిన్ను తాకనంటే, నా సుఖాన్ని అడ్డుకోక, నీ జీవితాన్ని ఫణంగాపెట్టి ఏడాది నుంచీ ఎందరెందరినో ఒప్పించి, మెప్పించి నాకోసం

## వాముతో గృహవైద్యం

వాము, బెల్లం కలిపి తింటే అజీర్తి తగ్గి, జీర్ణశక్తి వృద్ధి చెందుతుంది.

దగ్గు, ఆయాసానికి, మెంతులు, వాము కలిపి మరగకాచి, తేనె కలిపి త్రాగాలి.

వాము నీటిలో కొద్దిగా సోడా ఉప్పు (తినేది) కలిపి తాగితే కడుపులో నొప్పి తొందరగా తగ్గుతుంది.

పసిపిల్లలకి వాము వేయించి కొద్దిగా ఉప్పు కలిపి, మొదటి ముద్దలో నెయ్యి వేసి పెడితే అజీర్తి దగ్గరకి రాదు!

ప్రతిరోజూ వాము నమిలితింటే దంతాలు, చిగుళ్లు కుళ్లిపోకుండా ఉంటాయి. కానీ అతిగా వాము తింటే శరీరం వేడిచేసే ప్రమాదం ఉంది.

పొత్తూరి పద్మిని

పంపించావుగదే... ఇక నా పాపానికి పరిష్కృతి లేదు లచ్చీ... నాకే శిక్ష సరిపోదు లచ్చీ.. దీంతో నిన్ను పొడిచి నే జైలుకు వెళతా, యావజ్జీవ శిక్ష ననుభవిస్తూ నా పాపాన్ని తుడిచేసుకుంటానే!" అంటూ కత్తిని తీయబోయాడు. కానీ ఆ అవసరం కల్గలేదు వీరడికి. బయట పోలీసులు జీపులోంచి దిగి లాఠీలతో గుడిసెలోకి దూసుకువచ్చారు.

ఫలాని ఇంట్లో వ్యభిచారం కొనసాగుతున్నట్లు ఎక్కడ నుంచో గాలివార్తలు రావడంతో పోలీసులు విషయం తేల్చుకుందామని రంగంలోకి దిగారు. వీరడ్ని కటకటాల వెనక్కి పంపించారు.



# అద్భుత ప్రపంచం

## డబ్బున్న సరదా...

డబ్బు కోసం ఎందరెందరో ఎన్నో రకాలుగా తంటాలు పడుతుంటే, పుష్కలంగా డబ్బున్న వారు కొందరు సరదాకి కొన్ని పనులు చేస్తుంటారు. అలా సరదాగా తమ EGOని తృప్తి పరచుకోటానికి ఎంతేనా ఖర్చు పెడుతుంటారు.

రిచర్డ్స్ అలాంటి పనే చేశాడు. అగర్భ శ్రీమంతుడైన రిచర్డ్స్‌కి సాలీనా రకరకాల వ్యాపారాల మీద వచ్చే ఆదాయం కోట్లలో వుంది. సరదాగా, వినోదంగా కాలం గడిపే రిచర్డ్స్‌కి టెక్సాస్‌లోని వో ఫైవ్‌స్టార్ హోటల్‌లో స్నేహ విలీ తారసపడింది.

విలీ ఆ హోటల్‌లో ఎగ్జిక్యూటివ్. విలీ ప్రత్యేకత ఆమె కాళ్ళు. ఎంతో పొడుగరి, సొగసరి అయిన విలీ కాళ్ళు రిచర్డ్స్‌ని బాగా ఆకర్షించాయి. నెమ్మదిగా ఆమెతో తన పరిచయాన్ని స్నేహంగా మార్చుకున్నాడు. అలా సాగిన అతని స్నేహం కొన్నాళ్ళకి వో సరదాగా మారింది. విలీతో మాట్లాడి వో పథకం తయారుచేశాడు.

రిచర్డ్స్ పథకానికి ఆధారం అతనికి విలీ పట్ల వున్న ఆకర్షణ. విలీ కాళ్ళని నగ్నంగా చూట్టం అతనికి అత్యంత ప్రీతిపాత్రమైన విషయం. తనలాగే ఆ నగ్న కాళ్ళ సౌందర్యం అంటే యిష్టపడే వాళ్ళు చాలా మంది వుంటారన్న అభిప్రాయం అతనికి కలిగింది.

అంతే తన పబ్లిసిటీ డిపార్ట్‌మెంట్ వారిని పిలిచి విలీని రకరకాలుగా ఫోటోలు తీయించి ప్రాముఖ్యం కల్పించాడు. 'THE TALL BEAUTY' అన్న పేరుతో ఫోటోకి ఎంతో ప్రచారం లభించింది. అన్ని ఫోటోల్లో ప్రాధాన్యత విలీ పొడుగైన కాళ్ళకే. పైచిత్రం అన్ని ఫోటోల్లో విలీ కాళ్ళు. జీన్స్‌లోనో, మరో చిత్రమైన డ్రెస్‌లోనో బంధింపబడి కేవలం షేపే



కనిపించేలా వుంటాయి.

అలా విలీ కాళ్ళంటే ఎంతో ప్రచారం జరిగాక వాటిని కొన్ని లక్షల డాలర్లకి ఇన్సూర్ చేయించాడు రిచర్డ్స్ దాంతో విలీ కాళ్ళంటే చిత్రమైన పిచ్చి ఏర్పడింది. ప్రపంచంలో అత్యంత సుందరమైన కాళ్ళని, విలువైన కాళ్ళని పేరు వచ్చింది.

ఇంక అప్పుడు విలీ మోడలింగ్ ఆరంభమైంది. షూ పాలిష్, బూట్స్, గార్మెంట్స్, కార్లు, ఎలక్ట్రానిక్స్ యిలా ఎన్నెన్నో కంపెనీలు విలీ కాళ్ళు ఆధారంగా ADDS తీశాయి.

విలీ విజయం ఆమెకి లక్షలకొద్దీ డబ్బు సంపాదించి పెడితే, రిచర్డ్స్‌కి సరదా తీరింది. పథకం ప్రకారం ప్రయత్నిస్తే ఏదైనా సాధించవచ్చు అన్నది రిచర్డ్స్ థియరీ. తన థియరీని సరదాగానే కాక సీరియస్‌గా అప్లై చెయ్యటం అతని ప్రతిభ.

— రావు.